క్లుప్తంగా

ఘనంగా కాటన్ జయంత్యుత్సవం



కొప్పర్రులో కాటన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: పశ్చిమ డెల్టాలో నీటి ఎద్దడిని లేకుండా బ్యారేజీ నిర్మాణం, కాలువలు తవ్వించి రైతులను ఆదుకున్న మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని కొప్పర్రు గ్రామ ప్రముఖుడు, మాజీ సర్పంచ్ చినమిల్లి నరశింహారావు (బాబులు) అన్నారు. సోమవారం కాటన్ జయంత్యుత్సవం సొసైటీ ఆవరణలో నిర్వహించారు. స్థానిక కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబులు మాట్లాడుతూ కాటన్‌ను ఇక్కడి ప్రజలు దేవుడిగా కొలుస్తారన్నారు. రైతుల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చినమిల్లి వీరబాబు, పోలిశెట్టి బాసు, పేరంటాల నాయుడు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 28 మంది ఎంపిక



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అప్పారావు

నరసాపురం: వైఎన్ కళాశాలలో హెచ్ఆర్‌డీ సెంటర్ ఆధ్వర్యంలో దివీస్ ల్యాబొరేటరీస్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 28 మంది ఉద్యోగాలు పొందినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏపీవీ అప్పారావు చెప్పారు. బీఎస్సీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 28 మంది ఉభయగోదావరి జిల్లాల నుంచి హాజరయ్యారు. దివీస్ ల్యాబొరేటరీస్ హెచ్ఆర్ మేనేజర్ రాజేష్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ ఫార్మా రంగంలో ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. హెచ్ఆర్‌డీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలోని హెచ్ఆర్‌డీ సెంటర్ ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. అనేక కంపెనీల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

భక్తి శ్రద్ధలతో వాసవీ పారాయణ



పెనుగొండ మూలవిరాట్ ఆలయంలో తెలంగాణ మహిళా సంఘు నాయకులు

పెనుగొండ: శ్రీనగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో సోమవారం తెలంగాణ మహిళలు వాసవీ పారాయణ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇప్పటి వరకూ 75 ఆలయాల్లో వాసవీ పారాయణ వైభవంగా నిర్వహించినట్టు వారు వివరించారు. సంఘు అధ్యక్షురాలు జూలూరి స్వరూపరాణి ఆధ్వర్యంలో కార్యదర్శి బూరుగు శ్రీలక్ష్మీ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు లగిసెట్టి రాణి, కార్యదర్శి అర్ధం లలిత, కోశాధికారి పాపిశెట్టి రేణుక, నాగర్ కర్నూల్ సంఘు సభ్యులు పారాయణ నిర్వహించారు. ఆశీర్వచనాలు అందించిన పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి కృష్ణానంద పురి స్వామిజీ, మూలవిరాట్ ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఈఏపీ సెట్‌కు 1,012 మంది హాజరు



ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

సాక్షి, భీమవరం: పట్టణంలో సోమవారం నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఈఏపీ సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల, విష్ణు కాలేజ్ ఫర్ విమెన్, విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం నాలుగు కేంద్రాల్లో 1,048 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 1,012 మంది హాజరయ్యారు.

భక్తాంజనేయస్వామికి అభిషేకాలు

పాలకోడేరు: పెన్నాడలోని భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద సోమవారం హనుమద్ జయంత్యుత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం భక్తులు పండ్ల రసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం భగవన్నామ సంకీర్తన జరిగింది. మంగళవారం తేనెతో అభిషేకం, లక్షపత్రి పూజ, తులసి పూజ, అన్నసమారాధన నిర్వహిస్తామని కమిటీ పేర్కొంది.

శ్రీనివాస్ ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు



పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెడ్పీచైర్మన్ కవురు శ్రీనివాస్‌ని అభినందిస్తున్న నాయకులు



ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీనివాస్‌ను అభినందిస్తున్న పోడూరు మండల పార్టీ నాయకులు

పాలకొల్లు అర్బన్: శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన కవురు శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాలకొల్లు నుంచి సోమవారం పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. ముందుగా శ్రీనివాస్‌కి పాలకొల్లు వైసీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్లపై ర్యాలీగా విజయవాడ తరలివెళ్లారు. 2019 సెప్టెంబర్ 2న ఆయన పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్‌గా పనిచేశారు. అనంతరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యలమంచిలి జెడ్పీటీసీగా ఘన విజయం సాధించి అత్యంత ప్రతిష్టాత్మకమైన జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని చేపట్టారు. శాసన మండలి ఎన్నికల్లో స్థానిక సంస్థల కోటా నుంచి కవురు శ్రీనివాస్ ఊహించని రీతిగా పోటీలో నిలిచి భారీ మెజార్టీతో విజయం సాధించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి విధేయుడిగా నిలిచారు. కరువు శ్రీనివాస్ తాడేపల్లిలో శాసన మండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సోమవారం పలువురు నాయకులు తరలివెళ్లారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, ఎంపీపీలు చిట్టూరి కనకలక్ష్మి, సబ్బితి సుమంగళి, రావూరి వెంకటరమణ, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, గవర, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు బొడ్డేటి సూర్యనారాయణ, పెదపాటి పెద్దిరాజు, ఆలయాల చైర్మన్లు కోరాడ శ్రీనివాసరావు, కావలి శ్రీనివాసరావు, గాదె వెంకన్న, జోగి వెంకటేశ్వరరావు, మామిడి బాబు, నంబూరు గంగా పవన్, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, పార్టీ మండల కన్వీనర్లు ఎం మైఖేల్ రాజు, పాత్తూరి బుచ్చిరాజు, సచివాలయ కన్వీనర్లు పార్శి వెంకటరత్నం, మద్దాల వాసు, మద్దా చంద్రకళ, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, అడబాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ను అభినందించిన నాయకులు

పోడూరు: ఎమ్మెల్సీగా గెలుపొందిన పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌ఛార్జి కవురు శ్రీనివాస్ ప్రమాణ స్వీకారోత్సవానికి సోమవారం పోడూరు మండలం నుంచి అనేక మంది వైఎస్సార్ సీపీ నాయకులు హాజరయ్యారు. ఉండవల్లిలోని శాసన మండలి ప్రాంగణంలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన కవురు శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి హాజరైనవారిలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డీటీడీసీ బాబు, వైస్ ఎంపీపీలు గుబ్బల సత్యనారాయణ, ఇందుకూరి సీతారామరాజు, అల్లు మురళి, వీరవల్లి దుర్గరావు, పోడూరి సత్యసాయిబాబా, బీరా రాజశేఖర్, బొడ్డు బాబి, ముమ్మిడివరపు ఆంజనేయులు ఉన్నారు.

నేడు భగ్గేశ్వరంలో గడపగడపకు మన ప్రభుత్వం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో విలీనమైన భగ్గేశ్వరంలో మంగళవారం ఉదయం 8గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు తెలిపారు. శాసన మండలి సభ్యులు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా దేశాలమ్మ జాతర ప్రారంభం



దేశాలమ్మ ఆలయం వద్ద విద్యుద్దీపాలంకరణ



దేశాలమ్మ తల్లి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక లాకు సెంటర్ చింతలతోటలో కొలువై ఉన్న దేశాలమ్మ జాతర మహోత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సంవత్సరం అమ్మవారి ఉత్సవాలు 51వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం నుంచి 21వ తేదీ ఆదివారం వరకూ వారం రోజులు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. లాకు సెంటర్ నుంచి రైల్వే గేటు వరకూ విద్యుద్దీపాలంకరణ, అమ్మవారి చిత్రాలతో బారికేడ్లతో విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి 12 స్టేజీలపై 12 గ్రూపుల కళాకారుల ప్రదర్శనతో అమ్మవారి జాతర ప్రదర్శన నిర్వహించారు. రాత్రి 1 గంట సమయంలో బాణసంచా కాల్చారు. మంగళవారం అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. ఈ వారం రోజులు అమ్మవారికి కుంకుమ పూజలు చేస్తామని అర్చకులు తెలిపారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శిడగం సురేంద్ర, కార్యదర్శి గంధం లక్ష్మీనారాయణ, కోశాధికారి అయినాల సత్య సూర్య వరప్రసాద్, అమ్మవారి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పట్టణ వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, శిడగం రామలింగేశ్వరరావు, గొలగాని రమేష్, కొల్లి కొండ ప్రసాద్ తదితరులు ఉత్సవ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

మేడపాడులో ఉత్తరప్రదేశ్ వాసి మృతి

యలమంచిలి: మండలంలోని మేడపాడు కలెక్టర్‌గారి వీధిలో ఉత్తరప్రదేశ్‌కి చెందిన దినేష్‌కుమార్ (36) సోమవారం ఫిట్స్‌తో మృతి చెందారు. ఉత్తర ప్రదేశ్‌కి చెందిన ఏడుగురు యువకులు పాలకొల్లులో నివాసం ఉంటూ త్రిచక్రవాహనాలపై ఐస్ క్రీమ్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దీనిలో భాగంగా దినేష్‌కుమార్ సోమవారం ఐస్‌క్రీమ్ విక్రయిస్తూ ఫిట్స్ రావడంతో పడిపోయారు. స్థానికులు అతడ్ని 108 సహాయంతో పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. పాలకొల్లుకి చెందిన ఐస్‌క్రీమ్ పార్లర్ యజమాని ఏనుగంటి హజరత్తయ్య ఫిర్యాదు మేరకు యలమంచిలి ఎస్సై జాజుల విజయ నాగప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ఉత్తరప్రదేశ్‌కి మృతదేహాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.

1 నుంచి ఇంటర్‌లో అడ్మిషన్లు

ఉండి: ఉండి జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూన్ 1వ తేదీ నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు హైస్కూల్ హెచ్ఎం బేబీ సోమవారం తెలిపారు. బాలికలకు విద్యార్థులకు ఎటువంటి ఫీజులు ఉండవని టెక్స్ట్, నోట్ బుక్స్ ఉచితంగా ఇస్తామన్నారు. ఈ ఏడాది లెక్చరర్లతో పూర్తిస్థాయిలో బోధన జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు, పెద్దలు సహకరించి తమ పిల్లలను చేర్పించాలని ఆమె కోరారు.

చురుగ్గా ఉపాధి హామీ పనులు



సిద్ధాంతంలో వినతిపత్రం సమర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



కేపీపాలెంలో పంట బోదె తవ్వకం పనులు పరిశీలిస్తున్న రవికుమార్

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొగల్తూరు పంచాయతీలోని ఇంజేటివారిపాలెం, నక్కావారిపాలెం, పాలకమ్మ చెరువు, కేపీ పాలెంలోని రాజుగారి ఒడ్డు ప్రాంతంలో, కాళీపట్నం, పేరుపాలెం గ్రామాల్లో పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. సోమవారం కేపీ పాలెంలో చేపట్టిన పంట బోదె తవ్వకం పనులను ఏఎంసీ మాజీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్ పరిశీలించి ఉపాధి కూలీలకు పలు సూచనలు అందించారు.

ఉపాధి కూలీలకు కనీస వేతనం ఇవ్వాలి

పెనుగొండ: సిద్ధాంతం పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు కనీసం వేతనం రూ.18 వేలు అమలు చేయాలని సీఐటీయూ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిద్ధాంతం పంచాయతీలో సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి), కార్యదర్శి ఎస్‌వీవీ నరసింహమూర్తికి వినతిపత్రం సమర్పించారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. టెండర్ కార్మికులకు జనశ్రీ బీమా యోజన, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రతీ కార్మికునికి ఈఎస్ఐ అమలు చేయాలని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిశీలించి పరిష్కస్తామని సర్పంచ్‌చంటి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్ పాదుషా, కార్మికులు కే శివ, రమణ, ఆదినారాయణ పాల్గొన్నారు.

రూ.600 వేతనం ఇవ్వాలి

పెనుగొండ: జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలకు రోజు వేతనం రూ.600 చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘ పెనుగొండ మండల కార్యదర్శి షేక్ పాదుషా డిమాండ్ చేశారు. సోమవారం సిద్ధాంతంలో ఆచంట కాలువ పూడిక తీత పనులు చేస్తున్నా ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులకు వారి ఖాతాల్లో రోజుకు వందరూపాయలు మించి పడడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్రం ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయిండం వల్ల కూలీ రేట్లు దారుణంగా పడిపోయాయని విమర్శించారు. కనీన వేతనం అమలులోకి తీసుకురావాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి



స్పందనలో ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు వింటున్న నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ

నరసాపురం: స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ నుంచి మొత్తం 64 ఫిర్యాదులు అందినట్టు సబ్‌కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుల పరిష్కారం అంశానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రతీవారం ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. స్పందన దరఖాస్తుల అంశంపై తనకు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమస్య పరిష్కారమైన తర్వాత దరఖాస్తుదారుడికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

పెనుమంట్ర: నెగ్గిపూడి గ్రామ పంచాయతీలో కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తూ ఇటీవల విధి నిర్వహణలో గుండె పోటుతో మృతి చెందిన పులిదిండి చినబాబు కుటుంబానికి వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి అల్లం బుల్లిరెడ్డి, వెలగలేరు సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి సోదరులు సోమవారం రూ.4 వేలు ఆర్థిక సాయంతోపాటు, 25 కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగ నాథరాజు సహకరంతో ప్రభుత్వం పరంగా సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కంభాల కుమార్, సత్తి పరమేశ్వరరెడ్డి, నక్కా నరేష్, సాకా రాజు, నక్కా రాజు, నెల్లి కృష్ణ పాల్గొన్నారు.

నేడు చాంబర్స్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక భూపతిరాజు రామచంద్రరాజు అండ్ గోపాలకృష్ణంరాజు చాంబర్స్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 16వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. దివీస్ ల్యాబొరేటరీస్ సంస్థ ఈ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే విద్యార్థులు 2021, 2022, 2023 సంవత్సరాల్లో ఏదైనా డిగ్రీ (కెమిస్ట్రీ), పిజి (కెమిస్ట్రీ), బీ ఫార్మసీ చేసిన పురుష విద్యార్థులు అర్హులన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో ఇంటర్వ్యూకు హాజరవ్వాలన్నారు. పూర్తి వివరాలు కోసం కళాశాల ప్లేస్‌మెంట్ ట్రైనర్ కె. లక్ష్మణరావు 9701394660లో సంప్రదించాలన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలకు 6 నామినేషన్ల దాఖలు



తలుపుల శ్రీనివాసరావు

నరసాపురం: ఈనెల 26న నిర్వహించనున్న నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి సోమవారం తొలిరోజు 6 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి పూర్ల శ్రీనివాస్, ఎన్నికల కమిటీ సభ్యుడు ఉల్లంపర్తి సత్యనారాయణ, కొల్లాటి ఆదినారాయణ చెప్పారు. అధ్యక్ష, కార్యదర్శుల పదవులకు కామన బుజ్జి, యర్రంశెట్టి ఫణికర్, సంయుక్త కార్యదర్శి పదవికి కురెళ్ల సోమశేఖర్, కోశాధికారి పదవికి దొంగ సుభాష్‌బాబు, కార్యవర్గ సభ్యుల పదవులకు కురెళ్ల అన్నపూర్ణ, కోపెల్ల నాగశిరీష నామినేషన్లు దాఖలు చేసినట్టు చెప్పారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలుపుల ఎన్నిక

పాలకొల్లు సెంట్రల్: పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 11వ పర్యాయం తలుపుల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. సోమవారం పాలకొల్లు బార్ అసోసియేషన్ నిర్వహించిన ఎన్నికల్లో తలుపుల శ్రీనివాసరావుతో పాటు ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా వేదాల నాగరాజు, జాయింట్ సెక్రటరీగా ఎం ఆంజనేయులు, కోశాధికారి ఎన్ మోతిలాల్, లైబ్రరీ సెక్రటరీ పామర్తి నగేష్, మహిళ కార్యదర్శి గుబ్బల నాగలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా పిట్టా రాజ్ కుమార్, కత్తుల సత్యనారాయణ, వీరా వీరాజీ, భావన సునీల్, శ్రీనాథ్‌ను ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా యోహన్, సహాయ ఎన్నికల అధికారిగా హరగోపాల్ వ్యవహరించారు. ఎన్నికైన సభ్యులను న్యాయవాదులు, న్యాయవాది గుమస్తాలు అభినందించారు.

వాకర్స్ క్లబ్‌కు నూతన కార్యవర్గం

పెనుగొండ: పెనుగొండ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షుడుగా తాడి ఈశ్వర రెడ్డి, ఉపాధ్యక్షుడుగా సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా జవ్వాది వేణు, కోశాధికారిగా కొల్లాటి వీరన్న, సంయుక్త కార్యదర్శిగా మల్లికార్జునరావు, జవ్వాది వేణు ఎన్నికయ్యారు. సోమవారం పంచాయతీ పార్కు వద్ద నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో క్లబ్ గౌరవ అధ్యక్షుడు పిల్లి సత్తిరాజు, మాజీ అధ్యక్షుడు పల్లి వరప్రసాద్ బాబూరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ కృష్ణ మూర్తి, పాలకొల్లు క్లబ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KATTULA SRINIVAS PRASAD RAMA KRISHNA (NEW NAME), S/O KATTULA "SRI RAMA MURTHY, H.NO. 19-115/2, SIVALAYAM STREET, PENUGONDA, WEST GODAVARI DIST, AP." Is informed to the public that in my passport bearing No.H9477177, my name, and address wrongly mentioned as KATTULA SRINIVASA PRASADA RAMA KRISHNA (OLD NAME), H.No.19-115, CHETTLA PALLI VARI STREET. So, from today onwards, all my transactions made by my NEW NAME and address as per my aadhar card.

పాస్‌పోర్ట్ పోయినది

ద్వారంపూడి కమలాకర రెడ్డి S/O శ్రీనివాస నాగేంద్రరెడ్డి అను నేను వెలగలేరు (పెనుమంట్ర మం) వాసిని. నాకు U-7324808 అను నెంబరు గల పాస్‌పోర్ట్ కలదు. నా పాస్‌పోర్ట్ తణుకు నుండి ఇంటికి వెళ్ళుచుండగా మార్గమధ్యంలో పడిపోయినది. దొరికినవారు దయతో ఈ నెంబర్‌కి తెలుపగలరు.

9515875167

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసాపురం వారు ... 1374/2016 ఆర్.ఎస్.నెం. 278 లో ...

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 33732

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు



గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

నరసాపురం: నరసాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగుతున్నాయి. సోమవారం పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. తరువాత కథలు చెప్పడం, యోగా నేర్పించారు. ఈ సందర్భంగా నరసాపురం గ్రేడ్-1 గ్రంథాలయం లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి మాట్లాడుతూ వచ్చేనెల 11వ తేదీ వరకూ ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కె.వెంకటేశ్వరరావు, సుధీర్‌మోహన్, సూర్యంబాబు, భట్టిప్రోలు సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

పాలకొల్లు సెంట్రల్: వేసవి సెలవులను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకోకుండా పది మంది విద్యార్థులకు మరింత విజ్ఞానాన్ని పెంచాలనే విద్యా చైతన్య సమాఖ్య సభ్యుల సంకల్పం ఎంతో ఉన్నతమైనదని పట్టణ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.ఎస్.పి.ఎన్ వర్మ అన్నారు. విద్యా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో ఎం.ఎం.కె.ఎస్. మునిసిపల్ హైస్కూల్లో పది రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ తరగతులు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పది రోజులుపాటు కేవలం సైన్స్ ప్రయోగాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ఎం.ఎం.కె.ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఆటలకు ప్రాధాన్యమివ్వకుండా విద్య పట్ల శ్రద్ధ వహిస్తూ శిక్షణ తరగతులకు రావడం విద్యార్థుల పట్టుదలకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు విద్యా చైతన్య సమాఖ్య సభ్యులను అభినందించారు. ఈ పది రోజులు శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు ఇంటి వద్ద తయారు చేసిన ప్రాజెక్టులను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య కార్యదర్శి పోలిశెట్టి శ్రీశ్రీ, సభ్యులు మంచెం ఉమామహేశ్వరరావు, చినిమిల్లి వెంకట్రావు, మేడిశెట్టి వెంకట గణేష్, పడవల బాలరాజు, కొంతేటి ఫణికుమార్, శిరిగినీడి రాజ్యలక్ష్మి, జవ్వాది నాగేశ్వర రావు, వంగా కరుణకుమార్, మంచెం కనకరాజు, నక్కిన దేవి ప్రసాద్ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్

9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)

Office mail : tpgadvt@gmail.com